క్లుప్తంగా

కాంగ్రెస్ నాయకుల ప్రచారం



సిరికొండ: మండల కేంద్రంతో పాటు రావుట్ల, న్యావనంది, పెద్దవాల్గోట్, కొండూర్, గడ్కోల్, హుస్సేన్‌నగర్, చిన్నవాల్గోట్, కొందాపూర్, తూంపల్లి, జంగిలోడితండాలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి భూపతిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. బాకారం రవి, శివాజీనాయక్, బాలరాజ్ నాయక్, మోజీరాం, చందర్‌నాయక్, ఎర్రన్న, ప్రసాద్, దాసు, రమేష్, భాస్కర్, గంగారెడ్డి, నర్సింగ్, ఆసిఫ్, సురేష్, దిగంబర్, రాజ్‌కుమార్,మల్లేష్, గంగారెడ్డి, జాఫర్, నరేంధర్, ముత్తెన్న, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా..



సిరికొండ: మండల కేంద్రంలో శనివారం బీఆర్‌ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్ధతుగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉపసర్పంచ్ రామకృష్ణ, సంతోషరెడ్డి, సంతోష్, మారుతి, సతీష్, మురళి, లింగం పాల్గొన్నారు.



ఇందల్వాయి: మండలంలోని గన్నారం, ఇందల్వాయి, ఎల్లారెడ్డిపల్లె గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ బాజిరెడ్డి గోవర్ధన్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దాసు, పులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: నగరంలోని ఎన్‌ఆర్‌భవన్‌లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కమిటీ నాయకులు శనివారం ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఓడించాలని పిలుపునిస్తూ, పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజాపంథా నగర కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి, ఓట్ల కోసం సీట్ల కోసం ఈ మూడు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఓడించాలని, వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని గెలిపించాలని పిలుపునిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానంతో పనిచేస్తామన్నారు. నాయకులు కిషన్, మురళి, కిరణ్, విటల్, లక్ష్మీకాంత్, నర్సక్క, గోదావరి, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఓటు వేసే ముందు ఆలోచించండి





సంజీవయ్యకాలనీలో హరీశ్‌రావు రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు.. ఆర్‌ఆర్‌చౌరస్తాలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన బిగాల గణేశ్‌గుప్తా

- అర్బన్ ఎమ్మెల్యేగా బిగాలకు మరో అవకాశం ఇవ్వండి
- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- నగరంలో బీఆర్‌ఎస్ రోడ్ షో

ఖలీల్‌వాడి: ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీ, ఆర్‌ఆర్‌చౌరస్తాలో శనివారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఓటు అంటే మూడొద్దుల పండుగ కాదని, ఐదేళ్ల భవిష్యత్ అని అన్నారు. వివిధ పార్టీలు చేసే ప్రలోభాలకు లోబడి ఓటు వేయకూడదని సూచించారు. గతంలో నిజామాబాద్ నగరానికి, ఇప్పటికీ ఎంత మార్పు వచ్చిందో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అర్బన్ ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు మీతో ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఉన్నాడని తెలిపారు. ఎమ్మెల్యే బిగాలను గెలిపిస్తే రూ. 2వేల పింఛన్లను రూ. 5వేలకు పెంచుతామన్నారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద మహిళలకు రూ. 3వేల భృతిని ఇస్తామన్నారు. కేసీఆర్‌ని గెలిపిస్తే మనం బాగుపడుతాం, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మనం బాధ పడుతామని, నవంబర్ 30న జరిగే కారు గుర్తుకి ఓటు వేసి బిగాల గణేశ్‌గుప్తాను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవి చందర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, యెనుగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ధర్పల్లి: మోసపూరిత వాగ్దానాలు, అబద్ధపు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని మద్దుల్‌తండా, వాడి, హొన్నాజీపేట్, కొట్టాలపల్లి, సీతాయిపేట్, గోవింద్‌పల్లిలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరడంతో ఇంటింటికీ లబ్ధి పొందారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా ఎన్నికల్లో గెలవలేరన్నారు, కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే కరెంటు కష్టాలపాలవుతామని పేర్కొన్నారు. పదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోమారు తనను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, నాయకులు మహిపాల్, రాజుపాల్‌రెడ్డి, చిన్నారెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మద్దుల్‌తండాలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

ప్రజలకు సేవకుడిగా ఉంటాను



నగరంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న ధన్‌పాల్, బీజేపీ నాయకులు

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, ప్రజా సమస్యలు పరిష్కరించే సేవకుడిగా ఉంటానని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో శనివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ బీజేపీకి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. తాను సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు సేవ చేయడం తన కల అని తెలిపారు. కమీషన్లు, కబ్జాలకు అవకాశం లేకుండా పాలన అందిస్తానన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్ అని, తాను పక్కా లోకల్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓటేస్తే వృథా అయిపోతుందని, 50 ఏళ్లలో కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే పేదల సమస్యలు పరిష్కరిస్తానని, ఒక్కసారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డివిజన్‌వాసులు ధన్‌పాల్‌కు ఘన స్వాగతం పలికారు. ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు బీజ్జు మోహన్, పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, సుక్క మధు, మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, మెట్టు విజయ్, పంచరెడ్డి ప్రవళిక, లావణ్య, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి నాటకాలు ప్రతిబింబాలు



నిజామాబాద్ సిటీ: నాటకాలు భారతీయ సంస్కృతికి ప్రతిబింబాల లాంటివని జిల్లా నాటక రంగ విశేషతపై పరిశోధన చేసిన డాక్టర్ బాధర వేరి నాగరాజు అన్నారు. అనాదికాలం నుంచి సమాజంలో చైతన్యాన్ని, నాగరికతను, సంస్కృతిని విస్తరింపచేసినవి నాటకాలేనన్నారు. నగరంలోని హరిచరణ్ హిందీ విద్యాలయంలో శనివారం ఇతిహాస సంకలన సమితి ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'నాటక రంగ చరిత్ర' అనే అంశం ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నాగరాజు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో నాటకరంగము గొప్ప పాత్ర పోషించిందన్నారు. సీనియర్ నాటకరంగా కళాకారులు శ్రీపాద కుమార శర్మ మాట్లాడుతూ.. నాటక కలను బతికించడం కోసం చివరి శ్వాస వరకు పనిచేస్తానని అన్నారు. అనంతరం నాగరాజును, శ్రీపాద కుమార శర్మ, సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ సన్మానించారు. సంస్థ ప్రతినిధులు మోహన్ దాస్, ఋషి పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఖలీల్‌వాడి: నగరంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం పోలీస్ అబ్జర్వర్ రితురాజ్ రవి పరిశీలించారు. గతంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగిన ఘటన వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో పోలీసు బందోబస్తుపై వివరాలను తెలుసుకున్నారు. అలాగే ఖిల్లారోడ్డులో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా రితురాజ్ రవి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీసీపీ జయరామ్, సీఐలు నరహరి, వెంకటనారయణ, సతీష్, ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా





పాల్ద గ్రామంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి.. నల్లవెల్లిలో ప్రచారం చేస్తున్న భూపతిరెడ్డి భార్య వినోద

రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్: రూరల్ సెగ్మెంట్లో ప్రజలు ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ, రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని జలాల్పూర్, పాల్ద, తిర్మన్‌పల్లి, ఆకుల కొండూరు, కాలూరు, ఖానాపూర్ గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం కమీషన్ల కోసం పనిచేస్తుందని, బాజిరెడ్డి గోవర్ధన్ ఇసుక, మొరం, గుట్టలను మాయం చేశాడని వారు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు ఆగం కావద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందరికీ అందుతాయని వివరించారు. నాయకులు ముప్పగంగారెడ్డి, ఎల్లయ్య, రవీందర్, శేఖర్‌గౌడ్, మోహన్ పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి భార్య వినోద శనివారం ప్రచారం నిర్వహించారు. భూపతిరెడ్డికి ఓటర్లు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆమె సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు నవీన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, ఎంద్రాల గంగారం, ఒడ్డే రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్యాట్ల లింబాద్రి, గాండ్ల నర్సయ్య, రూప్‌సింగ్ రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాయకులు బాలరాజ్‌నాయక్, మోజీరం, మంగిత్య, వంచ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్‌ఎస్ ప్రచారం





నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే సతీమణి లత, బీఆర్‌ఎస్ మహిళా ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని వినాయక్‌నగర్, సుభాష్‌నగర్‌లో శనివారం బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్‌గుప్తా సతీమణి లత, మేయర్ నీతూకిరణ్ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకి ఓటు వేసి, గణేష్ బిగాలను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే వినాయక్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ గ్లోబల్ కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల సతీమణి బిగాల షాలిని, సోదరి వాణి సైతం బిగాల గణేశ్‌గుప్తాకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు.

24 నుంచి సీతారామచంద్రస్వామి పవిత్రోత్సవాలు

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ రామాలయంలో ఈ నెల 24 నుంచి 27 వరకు సీతారామచంద్ర స్వామి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్‌పర్సన్ సరళ మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి, శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరుకానున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆమె కోరారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీ





ముస్లిం మహిళల సమావేశంలో అభివాదం చేస్తున్న అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి.. ఆటోనగర్‌లో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

ఖలీల్‌వాడి: అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ అర్బన్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. మారుతినగర్‌లోని తన నివాసంలో శనివారం 20 క్రైస్తవ సంఘాలు షబ్బీర్‌అలీకి మద్దతు తెలిపాయి. అలాగే బోధన్ రోడ్డులోని ఫ్రూట్ మార్కెట్‌లో మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆటోనగర్‌లో ఎంఆర్ గార్డెన్‌లో లారీ మెకానిక్ అసోసియేషన్, ఆటో పార్ట్స్ ఓల్డ్ మోటర్ పార్ట్స్ అసోసియేషన్స్ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ గురించి ప్రత్యేకమైన డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. నా గెలుపు కోసం ప్రార్థన చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలు సమస్యలన్నీ తీరుస్తామన్నారు. సోనియాగాంధీ మహిళ సమస్యలను పరిష్కారించడానికి ప్రత్యేకంగా మహిళ డిక్లరేషన్ ప్రకటించారని తెలిపారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని మోసం చేశాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికి నిధులు ఇస్తామని తెలిపారు. ఇంటి స్థలాలు ఉన్నవారికి కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్య సహాయం అందిస్తామన్నారు. అందరు కలిసి ఏక తాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశ వేణు, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్‌హందాన్, పీసీసీ కార్యదర్శి గడుగు గంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నేత రత్నాకర్, నగర నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,600	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,720	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
జిర్నుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సప్త సాగరాలు దాటి -10.30,4.25
	మంగళవారం -1.30,7.30, 10.20
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-10.30,1.30, 7.30,10.30
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-12.40,7.15
	మంగళవారం(తెలుగు)-4.05,10.40
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00
స్క్రీన్-3	జనం(తెలుగు)-11.00
	సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40
	అన్వేషి(తెలుగు)-5.00
	మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50
స్క్రీన్-4	టైగర్-3(హిందీ)-10.05
	స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00
	కోడా కోలా(తెలుగు)-7.50
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)

సంక్షిప్తం

ఫ్రిజ్ వితరణ



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం కెనరా బ్యాంక్ పాంగ్రా శాఖ ఆధ్వర్యంలో సీఆర్‌ఎస్ పథకంలో భాగంగా రూ.35వేల విలువైన ఫ్రిజ్‌ను అందజేశారు. రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బస్‌స్టాండ్ నిర్మాణానికి విరాళం

ఇందల్వాయి: నల్లవెల్లి గ్రామంలో బస్‌స్టాండ్ నిర్మాణానికి నిజామాబాద్‌కు చెందిన బచ్చు గంగారాం ట్రస్ట్ వ్యవస్థాకుడు బచ్చు ప్రసాద్ విరాళం ఇస్తున్నట్లు సర్పంచ్ విజయలక్ష్మి, వీడీసీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా నిర్మాణ పనులకు శనివారం వారు భూమి పూజ చేశారు. బచ్చు ప్రసాద్, బచ్చు పురుషోత్తం, ఉప సర్పంచ్ బాబు శరత్, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సరీ పనుల పరిశీలన



ఇందల్వాయి: మండలంలోని మల్లాపూర్, లోలం, ఎల్లారెడ్డిపల్లె, అన్సాన్‌పల్లి గ్రామాల్లో నర్సరీ పనులను ఎంపీడీవో రాములు నాయక్ శనివారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. టీఏ మోతిరాం, సిబ్బంది ఉన్నారు.

పుస్తెమట్టెల అందజేత

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో మందుల సాయవ్వ కూతురు పెళ్లి కోసం ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి పుస్తె మట్టెలను అందజేశారు. గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, దామ నర్స య్య, ఒడ్డె రాజు, ఎంద్రాల గంగారాం ఉన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



ఖలీల్‌వాడి: నగరంలో ఇటీవల న్యాయసేవాధికార సంస్థ (డీఎల్‌ఎస్‌ఏ)ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో శంకర్ భవన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు షేక్ షానవాజ్, శిల్ప, కోమలికి శనివారం జిల్లా ప్రధాన జడ్జి సునీత కుంచాల బహుమతులు అందజేశారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ పాఠశాల విద్యార్థులు శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఆస్పత్రిలో వైద్య సేవలపై విద్యార్థులకు సిబ్బంది అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, ఆసిఫ్ పాల్గొన్నారు.